క్లుప్తంగా

గిరిజన హక్కులను పరిరక్షించుకోవాలి



మాట్లాడుతున్న అఖిల భారత సహాయ కార్యదర్శి తపస్వి ప్రరాజ్

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఆదివాసీ మహిళ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ విధానాలు–గిరిజన మహిళలపై ప్రభావంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారత సహాయ కార్యదర్శి తపస్వి ప్రరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల గిరిజన మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రోజు రోజుకు దేశంలో ఆదివాసీ మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, గిరిజన చట్టాలు, హక్కులు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఆదివాసీ హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి హైమావతి, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, మండల గిరిజన మహిళ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విజయ,ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్‌కు సన్మానం



జమాల్‌ఖాన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చింతూరు: హోలిస్టిక్ మెడిసన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్‌ను సన్మానించారు. సోమవారం హైదరాబాద్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంప్రదాయ ఔషధ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఆయుర్వేద వైద్యంతో ప్రజలకు ఉచితంగా సేవలందిస్తున్న జమాల్‌ఖాన్‌ను ట్రెడిషనల్ స్టార్ అవార్డుతో సన్మానించారు.

ఆరోగ్య భద్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

గంగవరం: ఏజెన్సీలో సికిల్‌సెల్ ఎనిమియా వ్యాధి నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పనకు ప్రచార రథం ద్వారా గిరిజన సంక్షేమశాఖ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా సికిల్ సెల్ వ్యాధిని తరిమికొడదాం మంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు పాఠశాలల ఆవరణలో ప్రచార రథాన్ని ఉంచి విద్యార్థులకు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారు. గంగవరం ఎంపీపీ పాఠశాల ప్రధానోధ్యాయులు చిన్నారెడ్డి, లావణ్య, జానకమ్మ ఉన్నారు.

పథకాలపై ప్రచారం

జి.మాడుగుల: మండలంలో ఎం.నిట్టాపుట్టు, సీకుంబంద, ఏడుచావళ్ల గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాపోరు యాత్ర–2 కార్యక్రమం జరిగింది. బిజేపీ గిరిజన మోర్చా మేధావుల విభాగ రాష్ట్ర కన్వీనర్ కురుసా పార్వతమ్మ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు. నేతలు నూకరాజు, పార్వతమ్మ, సింహచలం, చిరంజీవి, లక్ష్మణాచారి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు టైలరింగ్‌లో శిక్షణ



కేజీబీవీ విద్యార్థినులకు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తున్న సిబ్బంది

సాక్షి,పాడేరు: ఎస్ఎస్ఏ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక కేజీబీవీలో ఎంపిక చేసిన విద్యార్థినులకు టైలరింగ్‌లో శిక్షణ కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని పలువురు టైలర్‌ల వద్ద విద్యార్థినులు కుట్టు శిక్షణ పొందుతున్నారు. చదువుతో పాటు పలు వృత్తినైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.వృత్తి విద్య ట్రైనర్ రాజేశ్వరి, టైలరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు సుధ, శాంతి తదితరులు శిక్షణ ఇస్తున్నారు.



శివారుల్లోనూ ప్రగతి పరవళ్లు



కమ్మరితోట గ్రామంలో సీసీ రోడ్డు పనులు

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో మారిన రహదారులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజనులు

సీలేరు: వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొని మారుమూల కొండ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. కాలినడకన వెళ్లే గిరిజనులు నేడు తారురోడ్లు, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లపై ప్రయాణాలు సాగిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రోడ్లను వేయాలని గిరిజనులు మొరపెట్టుకున్నా కనీస పనులు చేపట్టలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి నరత్నాలు, అభివృద్ధి పథకాల పేరిట మైదాన ప్రాంతాలకే పరిమితం కాకుండా శివారు గ్రామాల్లో సైతం రోడ్లు వేసి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో గిరిజన గ్రామాల జాతీయ ఉపాధి హామీ పథకం కింద మారుమూల గ్రామాల్లో రోడ్లు కావాల్సిన గ్రామాలను గుర్తించి శరవేగంగా సర్వేలు చేపట్టి కోట్లాది రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టారు. మండలంలో 16 పంచాయతీల 321 గ్రామాలుండగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 32 గ్రామాలకు సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టి మరికొన్ని గ్రామాలకు గ్రావెల్ మెటల్ రోడ్లను వేశారు.

మండలంలో ఇలా

మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 21–22 ఏడాదిలో 15 వర్క్‌లు మంజూరు కాగా 15 మెటల్ రోడ్లకు, 36 కి.మీ మంజూరైంది.



ఏనుగుబయలులో పూర్తయిన సీసీ రోడ్డు

ఇందుకు 964 లక్షల నిధులు వెచ్చించారు. గ్రావెల్ రోడ్లు 15వర్క్‌లూ మంజూరుకాగా అందులో 30.2 కి.మీలకు రూ.869 లక్షలు మంజూరు చేశారు. 2023–24 ఏడాదిలో ప్రతి పంచాయితీకి రెండు గ్రామాల చొప్పున 32 గ్రామాలకు 41 వర్క్‌లు మంజూరు చేసి 4.5 కి.మీ మేరకు సీసీ రోడ్లు మంజూరు చేసి నిర్మించి రూ.1.80కోట్లలతో పనులు జరిగాయి.అలాగే గ్రావెల్ రోడ్లు 12 వర్క్‌లు మంజూరు కాగా 31.4కి,మి కు 967లక్షల రూపాయలు మంజూరు అయింది.అలాగే మెటల్ రోడ్డుకు 15 వర్క్స్ మంజూరు కాగా 28కి.మిలకు రూ.656 లక్షలు మంజూరు చేసి ప్రస్తుతం మండలంలో అన్ని రహదారి పనులు జరుగుతున్నట్టు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ డీఈ చాణక్యరావు తెలిపారు.

జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి



జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దారకొండ పంచాయతీ పలు గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు నిర్మించారు. మరికొన్ని గ్రామాల్లో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణతో ఎప్పటికప్పుడు పనులు నాణ్యతతో జరుగుతున్నాయి.

– రాజు, సర్పంచ్, దారకొండ

రోడ్డు సమస్య తీరింది



ఎన్నో ఏళ్లుగా మా చీడిగుంట గ్రామానికి రోడ్డు సదుపాయం లేదు. ఇటీవల ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మా ప్రాంతానికి వచ్చినపుడు రోడ్డు సమస్యను వివరించాం. స్పందించి నిధుల మంజూరుకు కృషి చేశారు. చీడిగుంట గ్రామానికి రూ.4లక్షలతో సిసి రోడ్డు నిర్మించారు. దీంతో మా గ్రామానికి రోడ్డు సమస్య తీరింది.

– కొర్రా సావిత్రి, చీడిగుంట గ్రామం

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

రాజవొమ్మంగి : రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల కేంద్రంగా మొత్తం 640 మంది ప్రథమ, ద్వితీయ ఇంటర్ పరీక్షలు రాయనున్నట్టు చీఫ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ ఎల్. సులోమి తెలిపారు. వీరిలో సప్లిమెంటరీ పరీక్షలు, ఒకేషనల్ కోర్సు రాసేవారు కూడా కలసి ఉన్నట్టు చెప్పారు. గురుకుల జూనియర్ కళాశాల నుంచి 245 మంది, స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాల నుంచి 319 మంది, స్థానిక హెచ్ ప్లస్ ఉమన్స్ కళాశాల నుంచి 29 మంది ఫస్ట్ ఇండ్ సెంకండ్ ఇయర్ విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో 16 సీసీ కెమెరాలతో లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాట్లు చేపట్టామని, ఫర్నీచర్, తాగునీరు, అందుబాటులో వైద్య సిబ్బంది తదితర అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

తహసీల్దార్‌గా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

హుకుంపేట: మండల తహసీల్దార్‌గా రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రాజ్యలక్ష్మి మన్యం పార్వతీపురంనకు బదిలీ అయ్యారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్‌ను సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు

జి.మాడుగుల: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా శ్రమించాలని వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలిపారు. మండలంలో భీరం పంచాయతీ అనర్ల గ్రామంలో సోమవారం పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవటానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నవరత్న పథకాలు ప్రవేశపెట్టి ప్రతీ గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం జగనన్న అని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి అనేక బృహత్తర పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేట్టారన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అధికారంలోని తీసుకువచ్చేందుకు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ కుడుమల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, సీదరి కొండబాబు, వంతాల రాంబాబు, గ్రీవెన్స్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, ట్రికార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అంద్రయ్య, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు వంతాల కృష్ణారావు, నాయకులు కృష్ణమూర్తి, సోమలింగం, చిట్టిబాబు, పండన్న, దేముళ్లనాయుడు, చిన్నాబాబు, డాక్టర్ చంటిబాబునాయుడు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గోపాల్, సచివాలయ కన్వీనర్లు కూర్మరాజు, అనిల్‌కుమార్, నారాయణ, మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ టౌన్: గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని మాదల పంచాయతీ మజ్జివలస, నందివలస గ్రామాల్లో ఆయన సోమవారం పర్యటించారు. గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన పథకాలపై ప్రచారం చేశారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు
- రోడ్‌షోకు పోటెత్తిన జనం



రోడ్ షోలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

అడ్డతీగల: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా పేద వర్గాల పెన్నిధిగా నిలిచారని నాగులపల్లి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. అడ్డతీగల, గొండోలు, కోనలోవ, గొంటివానిపాలెం, తిమ్మాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అడ్డతీగలలో పార్టీ నేతలు భారీ గజమాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమల్లోనికి తీసుకొచ్చి అమలు చేస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి గిరిజనుల సాగులో ఉన్న కొండపోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చారన్నారు. కనీస వసతులు లేని పాఠశాలల్లో నాడు–నేడు పథకం ద్వారా మౌలిక వసతులు అందుబాటులోనికి తెచ్చారన్నారు.ఆస్పత్రుల్లో పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. అడ్డతీగల మండలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.176 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోనికి వేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని సంబందిత శాఖల అధికారులకు పరిష్కారానికి నివేదించారు. మరోసారి ప్రజలకు చిత్తశుద్ధితో కూడిన సేవ చేసేందుకు జగనన్నకు అందరూ అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ప్రజలు చేయి చేయి కలిపి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు



దుంబ్రిగుడ పెట్రోల్ బంకులో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎం సింహాచలం

దుంబ్రిగుడ: విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జీసీసీ డీఎం దుప్ప సింహాచలం అన్నారు. మండల కేంద్రంలో ఉన్న జీసీసీ పెట్రోల్ బంకు, గ్యాస్ గోడౌన్‌ను ఆయన సోమవారం పరిశీలించారు, రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉండి పెట్రోల్‌లను విక్రయించాలన్నారు. గ్యాస్ విక్రయాలు పెంచి జీసీసీకు అధిక ఆదాయం సమకూర్చి విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ ఏడాది చింతపండు కొనుగోలు వేగవంతం చేసేందుకు జీసీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చట్ట వ్యతిరేక పనులకు పాల్పడ వద్దు



అనర్లలో గిరిజనులతో మాట్లాడుతున్న సీఐ రమేష్

జి.మాడుగుల: గంజాయి సాగు, రవాణా వంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కేసులు తప్పవని సీఐ రమేష్ హెచ్చరించారు. మండలంలోని బీరం పంచాయతీ అనర్ల గ్రామంలో స్థానికులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా, సాగు, సారా తయారీ, అమ్మకాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా జరగటానికి సహకరించాలన్నారు. గ్రామాల్లో సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మనోజ్‌కుమార్

పెదబయలు: మండలంలోని బొండాపల్లి, పోయిపల్లి పంచాయతీల్లో ఎస్ఐ పి.మనోజ్‌కుమార్ సోమవారం సందర్శించారు. రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. నీలగిరి చెట్లు నరికే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. చెట్లు నరికే సమయంలో ఇళ్లపై, విద్యుత్ వైర్లు, స్తంభాలు, సెల్ టవర్లపై పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో లోడ్ చేసి రవాణా చేస్తున్నారని, ఘాట్ రోడ్డు తదితర ప్రాంతాల్లోని మలుపుల వద్ద వాహనాలు వెళ్లక నిలిచిపోయిన సంఘటనలున్నాయని, డ్రైవర్లు, వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ జీపులు, ఆటోలు, వ్యాన్‌లు ఇతర వాహనాల్లో పరిమితికి మించి వాహనాలు ఎక్కించ వద్దన్నారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం



జడ్డంగిలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ భవనం దుస్థితి

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగిలో బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో గల టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ భవనం శిథిలస్థితికి చేరుకొంది. నివాస గృహాల నడుమ, రైతు భరోసా కేంద్రానికి సమీపంలో గల ఈ భవనప్రాంగణంలో పిచ్చి మొక్కలు బలసి, చెత్తచెదారం చేరింది.ఈ భవనంలో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, తదితర సామగ్రి తుప్పుపట్టిపోతోందని పలువురు చెబుతున్నారు.

విషకీటకాలు దర్శనమిస్తున్నాయంటున్నారు. ఈ శాఖకు సంబంధించి సిబ్బంది ఎవరూ స్థానికంగా లేకపోవడంతో నిర్లక్ష్యానికి గురైనట్టు చెబుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాని కోరుతున్నారు. ఈ విషయంపై బీఎస్ఎన్ఎల్ (ఏలేశ్వరం శాఖ) జేఈ దిలీప్ కుమార్‌ను వివరణ కోరగా జడ్డంగి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను, ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ టవర్ నిర్వహణను సూర్య కమ్యూనికేషన్స్ అనే ప్రయివేటు సంస్థకు అప్పగించినట్టు చెప్పారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ భవనం పరిసరాలను పరిశుభ్రపరచేలా చర్యలు తీసుకొంటామన్నారు.

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో చందర్‌రావు

దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం ఎంపీడీవో చందర్‌రావు సందర్శించారు.రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు భారతి, పుష్ప తదితరులున్నారు.

సిరులు కురిపిస్తున్న వైట్ బర్లీ



రాజవొమ్మంగిలో వైట్ బర్లీ పొగాకు కొనుగోళ్లు

రాజవొమ్మంగి: మన్యంలో విరివిగా సాగవుతున్న వైట్ బర్లీ పొగాకు పంట రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ సీజన్‌లో ఇప్పటికే పరిసర ప్రాంతాల నుంచి సుమారు 5లక్షల కిలోల పొగాకును కంపెనీలు కొనుగోలు చేశాయి. దీని విలువ సుమారు రూ.7.5 కోట్లు ఉన్నట్టు అంచనా. మండలంలోని పరిసర ప్రాంతాల్లో ఈ ఏడాది గరిష్టంగా సుమారు 3వేల ఎకరాల్లో వైట్ బర్లీ పొగాకు సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని ఎర్రగరప నేలలు పొగాకు సాగుకు అనువుగా ఉండడంతో ఎక్కువగా పండిస్తున్నారు. ఒక ఎకరంలో దాదాపు టన్ను పొగాకు దిగుబడిని రైతులు సాధిస్తున్నారు. పండిన పొగాను ఎప్పటికప్పుడు రైతుల నుంచి ప్రముఖ పొగాకు కంపెనీ ఐటీసీ, మరికొన్ని ప్రయివేటు కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ప్రస్తుతం కిలో పొగాకు ధర కిలో రూ.150 పలుకుతోంది. ఖర్చులు పోను రైతులు ఎకరా నేలలో రూ. 50వేలకు పైగా ఆదాయం పొందుతున్నారు. బర్లీ పొగాకును ఏడాదిలో వర్షాధారంగా సాగు చేసేవారు. ప్రస్తుతం మార్కెట్ బాగా ఉండడంతో రబీగా (వేసవి పంటగా/ తడుపు పొగాకు) కూడా పొగాకు సాగుచేస్తున్నారు. సాగుకు అవసరమైన నారు స్థానికంగానే లభిస్తోంది. కొంతమంది రైతులు రాజమహేంద్రవరం పరిసరాల్లోని నర్సరీల నుంచి నారును (సాప్లింగ్స్) కొనుగోలు చేస్తున్నారు. ఎకరా నేలలోకి 10వేల మొక్కలు అవసరం కాగా రూ. 5వేలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. ప్రధానంగా విస్–3, బ్యాంకెట్ –1 వంగడాలను ఈ ప్రాంతంలో రైతులు పండిస్తున్నారు. లాభాలు వస్తుండడంతో మన్యం రైతులు సాగుపై ఆధారపడుతున్నారు. రాజవొమ్మంగి, లబ్బర్తి, వట్టిగెడ్డ, అమీనాబాద్, కొయ్యూరు మండలం కంఠారం, బాలారం తదితర గ్రామాల్లో ఈ ఏడాది పొగాకును విరివిగా సాగు చేశారు. ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన కొండపోడు భూముల్లో కూడా రైతులు ఈ బర్లీ పంట సాగుచేస్తున్నారు.

ఆధునిక పరిజ్ఞానంతో చెరకులో అధిక దిగుబడులు

అనకాపల్లి : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రైతులు ఉపయోగించడం ద్వారా చెరకులో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఇన్‌ఛార్జ్ ఏడీఆర్ సీహెచ్.ముకుందరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో విశాఖ ఆత్మావారి సౌజన్యంతో యువరైతులకు వారంరోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. చెరకు సాగులో ఒంటికన్ను ముచ్చులను విత్తనంగా ఉపయోగించడం ద్వారా చెరకుసాగులో ఖర్చుతగ్గించు కోవడమే కాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిలక్ష్మీ మాట్లాడుతూ చెరకులో ఆదునిక వంగడాలు, ఆదునిక పద్ధతులను ఆచరించటం ద్వారా చెరకు రైతులు ఆర్థికంగా బలపడతారన్నారు. చెరకులో ఒంటికన్ను ముచ్చెలు, జంటచాళ్ల పద్ధతిలో అంతర పంటల సాగు, డ్రిప్ ఇరిగేషన్ విధానం, కలుపు నివారణ, ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా చెరకు 25శాతం అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కెవి.రమణమూర్తి, విశాలాక్షి , ఉమామహేశ్వరరావు, సీతారామలక్ష్మీ, చోడవరం చెరుకు కర్మాగారం పరిధిలోని 10మంది యువ చెరకు రైతులు పాల్గొన్నారు.

రేబాక పాలిటెక్నిక్ కళాశాలలో 28న జాబ్‌మేళా

అనకాపల్లి : రేబాక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఈనెల 28న మూడు కంపెనీలతో మినీ జాబ్ మేళా ఉదయం 10 నుంచి 4 గంటల వరకూ నిర్వహిస్తున్నట్టు సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు పదో తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసుకుని, 18 నుంచి 35 సంవత్సరాలు నిరుద్యోగులు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా దుర్గాలమ్మ విగ్రహ ప్రతిష్ట

బుచ్చెయ్యపేట: మండల శివారు పంచాయతీ నీలకంఠాపురంలో దుర్గాలమ్మ ఆలయ విగ్రహ, కలశ స్థాపన ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాల సాక్షిగా ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామస్తులతోపాటు రాజాం, పెదమదీన, తైపురం, ఆర్. శివరాంపురం, భీమవరం, కందిపూడి తదితర గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, సర్పంచ్ పడాల నాగభూషణం తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. రాత్రికి కోలాటాలు, భక్తి భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల్ని అలరించాయి.

చిన్నబ్బాయి దొర మృతికి సంతాపం



చిన్నబ్బాయి దొరకు నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది, నాయకులు

గంగవరం: గోకవరం ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయం హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్ (హెచ్‌జీఏ)గా పనిచేస్తున్న కుసుమరాయి గ్రామానికి చెందిన పాయం చిన్నబ్బాయి దొర (60) రాజమండ్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఈ నెల 29న ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయన హఠార్మరణంపై పలువురు దిగ్భ్రాంతి తెలిపారు. ఆయన మృతికి బీఎం విద్యాసాగర్, ఆముదాలబంద సర్పంచ్ పాయం రాజమ్మ, గంగవరం ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావుదొర, వైఎస్సార్‌సీపీ నాయకులు తమ్మన్నదొర, వెంకటేశ్వర్లు దొర, పంచాయతీ ఏఈ అబ్బాయిదొర, ఎల్ఐసీ ఏజెంట్ల యూనియన్ నాయకులు నాగరాజు, వెంకన్నదొర తదితరులు చిన్నబ్బాయి మృతికి సంతాపం తెలిపారు.